andhrajyothy.com
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.4 కనిష్ఠం 21.1
ఆంధ్రజ్యోతి
5
కామారెడ్డి
జిల్లా వార్తలు
శుక్రవారం 8 మార్చి 2024



ఓటు హక్కు వినియోగంపై అవగాహన

బీర్కూర్, మార్చి 7: బీర్కూర్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో గురువారం ఓటు హక్కు వినియోగంపై డ్వాక్రా మహిళలకు అధికారులు వినూత్న రీతిలో అవగాహన కల్పించారు. ఐకేపీ కార్యాలయం ఆవరణలో ఓటు హక్కు వినియోగంపైన మహిళలు ముగ్గులు వేశారు. మెహందీలు వేశారు. ముగ్గులు, మెహందీ కార్యక్రమం ద్వారా డ్వాక్రా మహిళలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం గంగాధర్, ఎస్‌హెచ్‌జీ మహిళలు, వీవోఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నింటా.. ఆమె విజేత!







హిస్తోంది. పొలంలోనే కాదు.. సమస్యలపై పోరాటాల్లోనూ అగ్రభాగాన నిలుస్తోంది. రంగం ఏది అయితేనేమి అన్నింటా తనదైన ముద్ర వేస్తోంది. ఎంత ఎదిగినా ఇల్లాలి బాధ్యతలను, మదిరిమలు పంచే అమ్మతనాన్ని దూరం చేసుకోవడం లేదు. ఆధునికతను, సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగుతోంది నేటి మహిళ. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం.

కామారెడ్డి, మార్చి 7(ఆంధ్రజ్యోతి)/కామారెడ్డి టౌన్: ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ.. ఇప్పుడు చట్ట సభల్లోనూ తన వాణి వినిపిస్తోంది. నాడు ఆంక్షల సంకెళ్లతో బడికి దూరమైన బాలిక.. నేడు చదువుల తల్లిగా మారి విశ్వ విద్యాలయాల్లోనూ పాఠాలు చెబుతోంది. ఇంటిని చక్క దిద్దుకుంటునే ఉద్యోగ బాధ్యతలు నిర్వ

రాజకీయాల్లోనూ మహిళామణులు

ప్రస్తుత సమాజంలో రాజకీయాల్లోనూ మహిళలు రాణిస్తున్నారు. పొలిటికల్‌లో కీలకమైన పదవులను అలంకరిస్తూ శాసిస్తున్నారు. రాజకీయాల్లోనూ ప్రభుత్వాలు మహిళలకు 50 శాతం పైగానే రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. అదే విధంగా పొలిటికల్ పార్టీలు సైతం పురుషులతో సైతం మహిళలకు స్థానం కల్పిస్తూ రాజకీయాల్లో ప్రోత్సహిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలదే పై చేయి అవుతోంది. జిల్లాలోని మొత్తం 236 ఎంపీటీసీల్లోనూ 123 మహిళలకే కేటాయించారు. ఇటీవల పదవీకాలం పూర్తి చేసుకున్న సర్పంచ్‌లలో 290 వరకు మహిళ సర్పంచ్‌లే ఉన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గాల్లోనే సగానికిపైగా వారే ప్రజాప్రతినిధులుగా ఉన్నారు.

- వంటింటి నుంచి పాలన దాకా.. పొలం నుంచి పోరాటాల వరకు
- జిల్లాలో అన్నింటా రాణిస్తున్న అతివలు
- రాజకీయాల్లో రాణిస్తూ ప్రగతి సాధిస్తున్నారు
- ఉన్నత స్థాయి ఉద్యోగాల్లోనూ మహిళలే
- ఆత్మ విశ్వాసంతో ముందుకు పోతున్నారు
- అన్ని రంగాల్లో ఉనికి చాటుకుంటున్న మహిళలు

ఇలా ప్రస్తుతం జిల్లాలో రాజకీయల్లో మహిళలు తమదైన పాత్ర పోషిస్తున్నారు. రాజకీయంగా ప్రభుత్వాలు మహిళలకు కల్పిస్తున్న రిజర్వేషన్లను అందిపుచ్చుకుంటూ ప్రజా సేవలో ముందుకు పోతున్నారు. కామారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్‌గా దఫేదార్ శోభ, కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి, వైస్ చైర్‌పర్సన్‌గా గడ్డం ఇందుప్రియ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా జ్ఞానేశ్వరీ ఇలా వీరే కాకుండా ఎంపీపీలు, జడ్పీటీసీలు ఈ పదవుల్లోనూ చాలా మంది మహిళలు ఉన్నారు. ఇలా రాజకీయంలోనూ రాణిస్తున్నారు.

ఉన్నత ఉద్యోగాల్లోనూ మహిళలే..

కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లోని కీలకమైన పోస్టుల్లోనూ మహిళలు ఉన్నారు. కీలకమైన శాఖలకు అధిపతులుగా మహిళలు రాణిస్తున్నారు. ఎస్పీ సింధూ శర్మ, జిల్లా వైద్య విధానపరిషత్ సూపరింటెండెంట్ విజయలక్ష్మీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా భాగ్యలక్ష్మీ, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా సుజాత, ఎస్సీ కార్పోరేషన్ అధికారి రజిత, మార్కెటింగ్ శాఖాధికారి రమ్యతో పాటు మరెందరో గ్రూప్-2, గ్రూప్-3, కింది స్థాయి ఉద్యోగాల్లోనూ రాణిస్తున్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 8వేల వరకు ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా ఇందులో మహిళ ఉద్యోగులే ఉన్నారు. అలాగే ప్రైవేటు రంగాల్లోనూ వేలాది మంది మహిళ ఉద్యోగులు పని చేస్తున్నారు.

పోరాడుతూ స్వశక్తిగా ఎదుగుతూ

జిల్లాలో చాలా మంది మహిళలు తమ హక్కుల సాధన కోసం ఓ వైపు పోరాడుతునే.. మరోవైపు స్వశక్తిగా ఎదుగుతూ ఆర్థికంగా బలపడుతున్నారు. ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, బీడీ కార్మికులు, మహిళ రైతులు కూలీలు, ఇతర ప్రైవేట్ రంగాల్లో పనిచేసే మహిళ కార్మికులు కనీస వేతనాలు, హక్కుల కల్పన కోసం పోరాడుతున్నారు.

జిల్లాలో వ్యవసాయరంగంలోనూ రాణిస్తున్నారు. మగవారితో సమానంగా వ్యవసాయ పనుల్లో ముందుకు పోతున్నారు. జిల్లా వ్యాప్తంగా రైతు వ్యవసాయ కూలీలు 2.50 లక్షల మంది ఉంటే ఇందులో 1.15 లక్షల మంది మహిళ వ్యవసాయ కూలీలు ఉన్నారు. రైతులు, రైతుకూలీలు మగవారితో సమానంగా వ్యవ సాయంలో పాలు పంచుకుంటున్నారు. వ్యవసాయం తర్వాత అత్యధికంగా కుటుంబాలు ఆధారపడి బీడీ పరిశ్రమపై ఉన్నాయి. బీడీ పరిశ్రమలో 90 శాతం మహిళలే ఉన్నారు. జిల్లాలో 1.10 లక్షల మహిళ బీడీ కార్మికులు ఉన్నారు. అదే విధంగా చాలా మంది మహిళలు స్వశక్తిగా ఎదుగుతూ ఆర్థికంగా బలపడుతున్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు పొంది ఎందరో మహిళలు తమ కుటుంబాలు ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకునేందుకు శ్రమిస్తున్నారు.

ఏ కష్టం వచ్చినా మహిళలు దీటుగా ఎదుర్కోవాలి

● సింధూశర్మ, ఎస్పీ



మహిళలకు ఏ కష్టం వచ్చినా దీటుగా ఎదుర్కోవాలి. మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతీ అంశాన్ని కూలంకుశంగా తెలుసుకోవాలి. అప్పుడే ఎక్కడైన అన్యాయం జరుగుతుందని అనిపిస్తే ఆయా చట్టాలపై ఉన్న అవగాహనల ద్వారా మహిళలు న్యాయం పొందే అవకాశం ఉంటుంది. ప్రతీ సంవత్సరం మహిళా దినోత్సవం జరుపుకుంటూనే దినదినాభివృద్ధి చెందేలా మహిళలు సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి. ప్రతీ మహిళలు పురుషలకు సమానంగా పోటీ పడి చదివి తన కాళ్ల మీద తాను నిలబడాలి.

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

● విజయలక్ష్మీ, డీసీహెచ్ఎస్, కామారెడ్డి



పట్టుదల, ఆత్మ విశ్వాసం ఉంటే స్త్రీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారు. మహిళలు తలుచుకుంటే కానిదంటూ ఏదీ ఉండదు. ఏ అంశం పైననైనా శ్రద్ధ వహిస్తే ఇట్టే పరిష్కారం కనుగొంటారని నేను నమ్ముతాను. మహిళలకు మంచి సేవలను అందించాలనే సంకల్పంతో గైనకాలజిస్ట్‌గా సేవలు అందించడంతో పాటు ప్రస్తుతం డీసీహెచ్ఎస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజలకు ఆరోగ్యపరంగా మెరుగైన సేవలు అందేందుకు కృషి చేస్తున్నాను.

మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడాలి

● నిట్టు జాహ్నవి, మున్సిపల్ చైర్‌పర్సన్, కామారెడ్డి



మహిళలు అన్ని రంగాల్లో ముందుంటూ పురుషులకు సమానంగా పోటీ పడాలి. ఆ ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం స్థానిక సంస్థల్లో సైతం 50 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ మహిళలను ప్రోత్సహిస్తోంది. మహిళలు చదువులోనే కాకుండా సామాజిక స్పృహను పెంపొందించుకొని ప్రజలకు సేవ చేయడానికి ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గృహానికే పరిమితం అవ్వకుండా సమాజంలో జరుగుతున్న వివిధ విషయాలపై అవగాహన కల్గి ఉన్నప్పుడే ఏ రంగంలోనైన రాణించే అవకాశం ఉంటుంది.

ఓపికకు చిహ్నం ఆడవారు

● గడ్డం ఇందుప్రియ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, కామారెడ్డి



ఓపిక, సహనానికి చిహ్నంగా ఆడవారు ఉంటారు. సమాజంలో జరిగే ప్రతీ అంశాన్ని పురుషులతో సమానంగా స్వీకరిస్తూ అంతే దీటుగా పరిష్కారం కూడా కనిపెట్టగల నైపుణ్యం ఆడ వారిలో ఉంటుంది. ప్రతీ మహిళ ధైర్యంతో ముందుకు అడుగువేసినప్పుడే సమాజంలో నిలదొక్కుకోగలదు.

ఖర్చు బారెడు.. ఆదాయం మూరెడు!



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

- కామారెడ్డి మున్సిపల్ అప్పు రూ.40 కోట్లు
- అన్ని విభాగాల్లో మార్పులు తీసుకువచ్చి ఆదాయం పెంచే విధంగా చూడాలి
- అన్ని మున్సిపాలిటీల కంటే కామారెడ్డి మున్సిపాలిటీ అధ్వానంగా ఉంది
- ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

కామారెడ్డి టౌన్, మార్చి 7: కామారెడ్డి మున్సిపాలిటీలో ఖర్చు బారెడు ఉంటే ఆదాయం మూరెడుగా ఉందని, ఏళ్ల నుంచి సమస్యలు తాండవిస్తున్నా మార్పు మాత్రం కనిపించడం లేదని ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి అన్నారు. గురువారం కామారెడ్డి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశంలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్‌లకు, అధికారులకు మున్సిపల్‌లో ఉన్న అనేక సమస్యలపైన చర్చించారు. మున్సిపల్‌లో అనేక బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో దాదాపు రూ.40కోట్ల వరకు అప్పులే ఉంటాయని తెలిపారు. కేవలం ప్రతీ సంవత్సరం 11 కోట్లు ఆదాయం వస్తుందని ఆ ఆదాయం ఏ మూలకు సరిపోవడం లేదని అన్నారు. ఈ ఆదాయం నుంచే కార్మికులకు జీతాలు చెల్లించడం, ఇతర పనులకు ఉపయోగిస్తున్నారని అన్నారు. మరీ విద్యుత్ విభాగాలతో పాటు మిగిలిన విభాగాలకు చెల్లించాల్సిన అప్పులను ఏ విధంగా తీరుస్తారని అన్నారు. ప్రస్తుతం రెవెన్యూ విభాగ పరిధిలోని కమర్షియల్ నిర్మాణాలు చేపట్టిన డొమెస్టిక్ చెల్లించే విధంగా ఆస్తి పన్నులను చెల్లిస్తున్నా వాటితో పాటు కుళాయిలు కలిగి ఉండి కూడా చెల్లించని వారిపై ప్రత్యేక దృష్టి సారించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఉద్యోగులు తమ పద్ధతిని మార్చుకోవాలని తప్పుచేస్తే చర్యలు తప్పవని తెలిపారు. రాష్ట్రంలోని ఆయా మున్సిపాలిటీల కంటే కామారెడ్డి మున్సిపాలిటీ అధ్వానంగా ఉందని అన్నారు. మున్సిపాలిటీలో ఉన్న 500 మున్సిపల్ స్థలాల్లో దాదాపు 300ల వరకు మున్సిపల్ స్థలాలను ఆయా కుల సంఘాలకు ఇస్తే భవిష్యత్తులో ఆయా చోట్ల ఏర్పాటు చేయాల్సిన పార్కుల పరిస్థితి ఏంటని అన్నారు. మున్సిపల్‌లో ఏర్పడిన సమస్యలను అందరం కలిసి తీర్చుకుందామని పార్టీలకతీతంగా ముందుకు రావడం హర్షనీయమని అన్నారు. కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు అంకితభావంతో పని చేయాలని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణ ప్రకృతి వనాలలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని కోరారు. మున్సిపల్ సమావేశంలో పలు ఎజెండాలను తమతో చర్చించకుండా తయారు చేశారని సమావేశాన్ని వాయిదా వేయాలని కాంగ్రెస్ కౌన్సిలర్‌లు తీర్మానాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్‌కు అందించారు. దీంతో మరోమారు ఎజెండాలోని ఏ అంశాన్ని చర్చించకుండానే వాయిదా వేశారు. కాంగ్రెస్ కౌన్సిలర్‌లు మాట్లాడుతూ ఎజెండాలోని పలు అంశాలను తమకు తెలియకుండానే చేర్చారని ఇప్పటికే రెండు సార్లు సమావేశాన్ని వాయిదా వేసినా మళ్లీ అదే ఎజెండా అంశాలను చేర్చుతూ వస్తున్నారని దీంతో మారోమారు సమావేశాన్ని వాయిదా వేయాలని కోరినట్లు తెలిపారు. కలెక్టర్ సీనియర్ అధికారులతో కమిటీ వేసి వేసవి నీటి ఎద్దటిని తీర్చడంతో పాటు ఇతర పనులపై సమీక్షిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రస్తుతం తీసుకువచ్చిన ఎజెండాను అమలులోకి తీసుకువస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇందుప్రియ, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

బాన్సువాడ ఫిల్టర్‌బెడ్ నుంచి పాకురు తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

బాన్సువాడ, మార్చి 7: 'బాన్సువాడలో కలుషిత నీరే తాగునీరు' అనే కథనాన్ని 'ఆంధ్రజ్యోతి' జిల్లా ఎడిషన్‌లో గురువారం ప్రచురితం అయింది. దీనికి స్పందించిన మున్సిపల్ అధికారులు వెంటనే ఫిల్టర్ బెడ్‌లోని కలుషిత నీటిని తొలగించి, పేరుకుపోయిన పాకురును మున్సిపల్ సిబ్బంది తొలగించారు. అనంతరం ఫిల్టర్ బెడ్‌లో మంచి నీటిని నిల్వ చేసేందుకు పైప్‌లైన్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణ ప్రజలు 'ఆంధ్రజ్యోతి' కథనాన్ని ప్రచురితం చేసినందుకు ప్రజలు అభినందించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రజలు కోరారు.



ఫిల్టర్ బెడ్‌లో పాకురును తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది, ఇన్‌సెట్‌లో నీటిని నింపుతున్న దృశ్యం

ముస్తాబైన శివాలయాలు



కామారెడ్డిలో ముస్తాబైన శివాకేశవ ఆలయం

- నేడు శివరాత్రి ఉత్సవాలు
- శివనామస్మరణతో జాగరణకు సిద్ధమైన భక్తులు
- ముక్కంటి సేవలో భక్త కోటి
- జిల్లాలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్న భక్తులు

కామారెడ్డి టౌన్/రామారెడ్డి/తాడ్వాయి/మాచారెడ్డి/సదాశివనగర్/లింగంపేట/పిట్లం/నాగిరెడ్డిపేట, బాన్సువాడ టౌన్: మార్చి 7: హర హర మహాదేవ శంభో శంకర.. అంటూ శివనామస్మరణకు భక్తులు సిద్ధమయ్యారు. శుక్రవారం పవిత్ర శివరాత్రి పర్వదినం సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని శివాలయాలన్నీ ముస్తాబయ్యాయి. ఆయా ఆలయ కమిటీల ప్రతినిధులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం నుంచి ఆలయాల్లో పూజలు నిర్వహిస్తూ భక్తకోటి ముక్కంటి సేవలో తరించనున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కిష్టమ్మరోడ్డులో గల శివకేశవ ఆలయం, గోపాలస్వామి రోడ్డులోని ఉత్తర ద్వారా విఠలేశ్వరుని ఆలయం, హౌసింగ్ బోర్డు కాలనీలోని స్ఫటిక లింగంతో తయారు చేసిన శివలింగంతో పాటు విద్యానగర్ కాలనీలోని శివాలయం, స్నేహపూరి కాలనీలోని నీలకంఠేశ్వరస్వామి, ముదాంగల్లిలోని శివాలయం, అడ్లూర్, దేవునిపల్లి, రామేశ్వర్‌పల్లి, టేక్రియాల్ శివాలయాలు, క్యాసంపల్లిలో రాజరాజేశ్వరాలయంతో పాటు రామారెడ్డి మండలం మద్దికుంట బుగ్గ రామలింగేశ్వరాలయం, ఉప్పల్‌వాయి, పోసానిపేట, తాడ్వాయి మండలంలో భీమేశ్వరాలయం, క్రిష్ణాజివాడిలో రాజరాజేశ్వరాలయం, గాంధారి మండలంలో సంగమేశ్వరాలయం, సదాశివనగర్‌లో విశ్వేశ్వరాలయం, అమర్లబండ, ధర్మారావుపేట్, కల్వరాల్, దగ్గి, మల్లన్నగుట్టలో రాజరాజేశ్వరాలయం, మాచారెడ్డి మండలం బండరామేశ్వరపల్లి రాజరాజేశ్వర ఆలయం, లింగంపేట మండలంలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. లింగంపేట మండలంలోని లింగంపేట నగరేశ్వర ఆలయం, జగన్నాథ ఆలయం, అయ్యపల్లిలోని ప్రభుస్వామి ఆలయం, మెంగారంలో రాజరాజేశ్వర ఆలయం, కొర్పోల్‌లోని శివాలయం, శెట్పల్లిలోని మల్లిఖార్జున ఆలయం, పిట్లంలోని రాజన్నకుంట సమీపాన గల రాజరాజేశ్వర శివాలయం, నాగిరెడ్డిపేట మండలంలోని తాండూరులో త్రిలింగ రామేశ్వరాలయం, బాన్సువాడలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. జిల్లాలోని భక్తులు శివ నామస్మరణతో ఉపవాస దీక్షలతో శివలింగాలను దర్శించుకొని బిల్వపత్రి ఆకులను సమర్పించి కుటుంబ సమేతంగా మొక్కులు తీర్చుకునేందుకు సిద్ధమయ్యారు. శివాలయాలన్నీ జిల్లాలో ఉత్సవాల సందడి నెలకొంది. శివనామస్మరణతో భక్తులు శివరాత్రి రోజు ఉపవాస దీక్షలు విడిచిన అనంతరం రాత్రి జాగరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. హర హర మహాదేవ శంభోశంకర నామస్మరణతో భక్తులు శివుని తరించనున్నారు. ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

వీక్లి మార్కెట్‌లో జాగరణకు ఏర్పాట్లు పూర్తి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వీక్లి మార్కెట్‌లో ప్రతీ ఏటా ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే జాగరణ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 1 గంటల వరకు ఈ జాగరణ కార్యక్రమం కొనసాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. సాంస్కృతిక, పూజ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు.

పండ్ల ధరలకు రెక్కలు

శివరాత్రి సందర్భంగా పండ్లు, పూల ధరలకు రెక్కలు వచ్చాయి. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండల కేంద్రాల్లో పండ్ల వ్యాపారులు పెద్ద ఎత్తున పండ్ల దుకాణాలు ఏర్పాటు చేశారు. శివరాత్రికి భక్తులు ఉపవాస దీక్షలు చేసి సాయంత్రం వేళలో పండ్లను తీసుకుంటారు. పండ్లకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు రూ.20 నుంచి రూ.50వరకు మామూలు సమయంలో కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారు. పూలు సైతం అదేస్థాయిలో ధర పలుకుతున్నాయి.



పండ్లు కొనుగోలు చేస్తున్న దృశ్యం



పూజా సామాగ్రి కొనుగోలు చేస్తూ..



సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ

● నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్, మార్చి 7 : కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతిరెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూరల్ పరిధిలోని గ్రామాలకు చెందిన 308మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ తమ తర బేదాలు చూడదన్నారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో సంక్షేమపథకాలు అన్నీ ఆ పార్టీ కార్యకర్తలు, అనుచరులకే ఇచ్చుకున్నారని విమర్శించారు. 308 కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఎమ్మెల్యే పంపిణీచేశారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ రాదు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు రావని బీఆర్ఎస్ చేసిన అసత్య ప్రచారాలు చేసినా.. ప్రజలు నమ్మలేదన్నారు. ఆరు గ్యారంటీలను కూడా సీఎం రేవంత్ రెడ్డి తప్పకుండా అమలు చేసితీరుతారని ఎమ్మెల్యే బరోసా ఇచ్చారు. జీరో కరెంట్ బిల్లు అమలు కూడా ప్రారంభమైందని 200 యూనిట్ల లోపు వారికి కరెంట్ బిల్లు కట్టేఅవసరం లేదని అన్నారు.

ఇందిరమ్మ పాలనలోనే పేదలకు న్యాయం :ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

ధర్పల్లి: ఇందిరమ్మపాలనలో పేదలకు లబ్ధిచేకూరుతుందని నిజామాబాద్‌రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ధర్పల్లి, సిరికొండ, ఇందల్వాయి మండలాలకు చెందని 308మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదా రులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గృహజ్యోతి, గృహ లక్ష్మీ పథకాలు లబ్దిదారులకు అందాయని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే రైతులకు రుణమాఫీ, ఇందిరమమ ఇళ్ల పథకాలు సీఎం ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సారిక హన్మంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్‌రాజ్, చెలిమెల శ్రీనివాస్, షప్పాల సుభాష్, లచ్చర్ల గంగారాం, ఆనంద్, కుమ్మరి గొండన్న, అబ్దుల్‌అమీద్, ఆయా గ్రామాల అధికారుల, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన

జక్రాన్‌పల్లి, మార్చి7: జక్రాన్‌పల్లి మండలంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో గురువారం సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నమూనాలను తెలంగాణ యూనివర్సిటీ ప్రత్యేక అధికారి మహేందర్ అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను తిలకించి విద్యార్థులకు సైన్స్ పట్ల శాస్త్రీయ పరిశోధన పట్ల పవర్ సహాయంతో ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, జక్రాన్‌పల్లి, డిచ్‌పల్లి ప్రిన్సిపాల్‌లు రాజేశ్వర్‌రెడ్డి, గణేష్, ప్రధానోపాధ్యాయుడు లింగన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శైవక్షేత్రాలు



నగరంలో శంభులింగేశ్వరాలయం



నందిపేటలోని నందికేశ్వర ఆలయం



ఆర్మూర్‌లో సిద్దులగుట్టపై కోనేరు



ముస్తాబైన పడిలేచిన మర్రిచెట్టు దేవస్థానం



లొంకరామలింగేశ్వర స్వామి ఆలయం

నిజామాబాద్‌అర్బన్,మార్చి 7 : మహాశివరాత్రి వేడుకలకు జిల్లాలో ని శివాలయాలన్ని ముస్తాబయ్యాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల కోసం శివాలయాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. జిల్లాలలోని ప్రసిద్ధ శివాలయాలన్ని శివరాత్రి సందర్భంగా విశేష పూజలు, అభిషేకాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని నీలకంఠేశ్వరాలయం, శంభులింగేశ్వరాలయం, నందిగుట్ట శివాలయం, ఉమామహేశ్వర ఆలయాలు, లింగేశ్వరగుట్ట శివాలయం, తదితర ఆలయాలు శివరాత్రి వేళ ఉత్సవాలకు సిద్ధమయ్యాయి.

● నీలకంఠాభరణం..నీలకంఠేశ్వరాలయం...

జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో శివలింగం స్వయంభుగా వెలసిన శివాలయమే నేటి నీలకంఠేశ్వరాలయంగా ప్రసిద్ధి చెందింది. ఒకటోవ శతాబ్దంలో జైనుల కోసం శాతవాహన రాజు శాతకర్ణి-2 ఈ ఆలయాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది.ఈఆలయ నిర్మాణం ఉత్తర భారతీయ నిర్మాణశైలిని కలిగి ఉంటుంది. అతి పురాతనమైన ఈ ఆల యం త్రిమూర్తులు వెలిసిన అరుదైన పుణ్యక్షేత్రంగా చెప్పవచ్చు. ఈ దేవాలయం నాడు నిజాంవ్యతిరేక పోరాటంలో రజాకార్లపై తిరుగు బాటు చేసిన స్థానికఉద్యమకారులకు రహస్యస్థావరంగా నిలచినట్లు తెలుస్తోంది.

● శంబులింగేశ్వరాలయం

నగరంలోని నెహ్రూపార్క్ సమీపంలో అతి పురాతనమైన శంబులింగేశ్వరాలయం ఉంది. త్రేతాయుగంలో ఈస్వయంబు శంబులింగేశ్వరాలయం వెలిసినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ ఆలయంలో వసంతపంచమి సందర్భంగా విశేషపూజలు చేయడంతో పాటు భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా ఈఆలయం ప్రసిద్ధిగాంచింది.

● నందిగుట్ట ఆలయం

నగరంలోని నాగారంలో గల గుట్టపై నందిగుట్ట శివాలయం ఉంది. శివరాత్రి సందర్భంగా ఇక్కడ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 750ఏళ్ల క్రితం ఈ ఆలయం వెలిసినట్లుగా తెలుస్తోంది.

నందిపేట: మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న శివాలయాలు శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైనాయి. మండల కేంద్రంలోని శ్రీ కేదారేశ్వర ఆశ్రమం, నందికేశ్వర ఆలయం, ఉమ్మెడ పాత గ్రామంలోని శ్రీ ఉమా మహేశ్వర ఆలయాలు ఉత్సవాలకు రూపుదిద్దుకున్నాయి. నిర్వహకులు ఏర్పాటు చేశారు. జాతరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. పెద్ద మొత్తంలో అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. శివాలయాల వరకు భక్తులకు రవాణ సౌకర్యం కల్పించడానికి కొందరు ట్రాక్టర్లు సమకూర్చగా, కొందరు ప్రైవేట్ పాఠశాలల యజమానులు బస్సులను ఉపయోగిస్తున్నారు.

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంలోని ప్రసిద్ధ ఏకచక్రేశ్వ రాల యం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. శుక్రవారం మహాశివరాత్రి పర్వ దిన వేడుకలకు అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ పూర్తి చేసింది. 8వ తేది శుక్ర వారం కొనసాగనున్న మహాశివరాత్రి వేడుకలకు శివాలయాన్ని సుంద రంగా ముస్తాబు చేశారు. ఆలయం లో తెల్లవారు జాము నుంచి అర్ధరాత్రి వరకు ప్ర త్యేక పూజా కార్యక్రమాలు కొనసాగనున్నాయి. శుక్రవారం తెల్లవారు జామున 4 గంటల నుంచి 5 గంటల వరకు గర్భాలయ ధర్మదర్శనం, ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అభిషేకాలు, రాత్రి 9 గంట లకు స్వామి వారి కల్యాణం మహోత్సవ వేడుకలు కొనసాగను న్నా యి. రాత్రి 12 గం టలకు స్వామి వారికి నిశిపూజ కార్యక్రమాలు నిర్వ హించనున్నారు. శనివారం ఉత్సవాలలో రెండవ రోజు మధ్యాహ్నం 3 గంటలకు రథోత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపాలతో శివాల యం కాంతులీలుతుంది. రెండురోజుల పాటు ఆలయ ప్రాంగణంలో జాతర కొనసాగుతుంది. భక్తులకు కావాల్సిన అన్ని సౌక ర్యాలను కల్పించారు. తాగునీటి వసతి, విద్యుత్, విద్య సదుపాయాలను కల్పిం చారు.

● ఆలయ నేపథ్యం

శాండిల్య మహర్షి తన శిష్యులతో ఈ దేవాలయంలో వేదఘోష జరిపేవారని శివలీలామృతం అనే గ్రంథం చెబుతోంది. కాకతీయుల పరిపాలన కాలంలో ముష్కరులు దక్షిణ దేశ దండయాత్రకు పూనుకోవడం వలన అతి సుందరమైన ఈ దేవాలయాన్ని ముష్కరుల బారి నుంచి కాపాడటానికి భూస్థాపితం చేశారని గ్రంథంలో పేర్కొ న్నారు. గుంటూరు వాస్తవ్యుడు రామిరెడ్డి బోధన్‌లో స్థిరపడటానికి ఒక మట్టికోటను చదును చేస్తుండగా 07-02.1959న ఈ అపూరూప దేవాలయం బయల్పడింది. దేవాలయంలో పుష్య బహుళ అమావాస్య రోజుననే బయల్పడటంతో స్వామి వారి మహత్యం సాక్షాత్కారమవుతుంది. దీంతో ఆలయాన్ని బహుసుందరంగా నిర్మించారు. అప్పటి నుంచి ఈ ఆలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలుస్తోంది. బోధన్ పరిసర ప్రాంతాల నుండే కాక మహారాష్ట్ర, కర్నాటక భక్తులకు కూడా కొంగు బంగారమై నిత్య ఆరాధ్య దైవమై విలసిల్లుతుంది.

● మహాశివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు

మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మహాశివరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కన్నె హనుమంతరావు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నీటి సౌకర్యం, వైద్య సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు. జాతరలో ముందుగానే దుకాణాల ఏర్పాటు కోసం స్థలకేటాయింపుల పె ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేవాలయ పరిసరాలలో మత్తు పదా ర్థాల అమ్మకాలు, జూదంఆటకు నిషేధాజ్ఞ విధించారు. మున్సిపాలిటీ పోలీసుల శాఖ నుంచి ప్రత్యేక చర్యలకు, ఏర్పాట్లకు అనుమతులు కోరారు.

పెర్కిట్: ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దులగుట్టపై ఆలయ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. శుక్రవారం శివరాత్రి సందర్భంగా ఆర్మూర్ పట్టణ చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చేసి సిద్దేశ్వరునికి దర్శనం చేసుకుంటారు.

● భక్తులు కోరిన కోర్కెలు తీర్చే శ్రీ రామలింగేశ్వర స్వామి

సిరికొండ:మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మూడు రోజుల పాటు శ్రీలొంక రామలింగేశ్వర స్వామి జాతర నేటి నుండి ఆదివారం వరకు జరుగుతుంది.ఆలాయ కమిటి సభ్యులు జాతర కోసం అన్ని ఏర్పాట్లు చేశారు.సిరికొండ మండల కేంద్రానికి ఎనిమిది కిలోమీటర్ల దూరాన దట్టమైన అడవీలో వెలిసిన శ్రీ లొంక రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు శుక్రవారం మొదలై ఆదివారం వరకు జరుగుతాయి.శ్రీ లొంక రామలింగేశ్వర స్వామి భక్తులు కోరిన కోరికలు

మెండోర: ఉత్తర తెలంగాణలో రెండవ కాశీగా చెందిన హరిహర సుతుడు సీతరామ లక్ష్మణ సహితుడు కొలువైన క్షేత్రం పోచంపాడ్ గ్రామం. పవిత్ర గౌతమి నది తీరాన వెలిసిన శివాలయం శ్రీ కొదండ రామాలయం పోచంపాడ్ గ్రామానికి వన్నె తెచ్చాయి. ఎంతో ప్రాశ స్త్యం కలిగిన శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరం గా వైభవంగా నిర్వహిస్తారు. శ్రీరాముడు వనవాసం సమయంలో ఈ ప్రాంతంలో సంచరించడంతో ఈప్రాంతం శ్రీరామునిపాదస్పర్శతో పుణితం అయిందని భక్తులు ప్రగాఢ విశ్వాసం. పురాణాల ప్రకారం శివాలయం విశిష్ఠత ఈ విధంగా ఉంది. తండ్రికి ఇచ్చిన మాట కోసం శ్రీరాముడు 14ఏళ్ల వనవాసం సమయంలో గోదావరి నంది వెంబడి సంచరించినట్లు ఇక్కడిఅనవాళ్లు తెలుపుతున్నాయి.శ్రీరాముడు వనవా సం చేస్తున్న సమయంలో కుస్తాపురం (ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజె క్టు నిర్మాణంలో మునిగిపోయింది) గ్రామంలో గోదావరి నది చేరుకో గానే వశిష్ఠ మహర్షి సూచన మేరకు బ్రహ్మహత్యపాపా వి ముక్తి కోసం శ్రీరాముడిని కాశిలోనుంచి సువర్ణలింగాన్ని తెచ్చి పూజించాలి సూచిస్తారు.ప్రస్తుతం ఎస్సారెస్పీలో ముగిపో యింది. శివాలయంలో నందీశ్వర విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేయించారు.

● సాలగ్రామ నందీశ్వరుడు

పోచంపాడ్‌లోని ఆలయంలో కొలువైన నందీసాల గ్రామం నందీశ్వరుడు కావడంతో ఆలయం మరింత ప్రాధానయం సంచరించుకుంది. నందీశ్వరునికి సంబంధించిన ప్రాశస్త్యం ఇలా ఉంది. శ్రీఆముడు ప్రతిష్టించిన సైకత లిం గాన్ని తీసుకువచ్చి ప్రతిష్టించాలని చూడగా సాధ్యం కాకపోవడం తో కాశీ నుంచి శివలింగాన్ని తెప్పించి హంపి విరూపాక్ష నరసింహ భా రతిస్వామి చేతుల మీదుగా ప్రతిష్టించారు. నందీశ్వరుని కుసత పురం గ్రామం నుంచి తీసుకువచ్చి ప్రస్తుత శివాలయం ప్రతిష్టిం చారు. ఆ నందిని సాలగ్రామ నందీశ్వరునిగా ఇప్పటికి మనం చూడవచ్చు.

శివరాత్రికి ఏర్పాట్లు పూర్తి : సాగర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్

మహాశివరాత్రి ఉత్సవాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తుల సౌకర్యార్థం కోసం ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లను చేశాం. జాగరణ కోసం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఉత్సవాలకు అంగరంగా వైభవంగా నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

ముప్కాల్: మండల కేంద్రంలోని పడిలేచిన మర్రిచెట్టు దేవస్థానం వద్ద కొత్తపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయ పూజరులు బుధవారం మూడు రోజులు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వస్తి వచనం నిర్వహిం చారు. అనంతరం నవగ్రహ స్థాపన, అగ్ని ప్రతిష్ఠా హోమం, రుత్విక్ వరుణం, రుద్రహోమం, తీర్థప్రసాద వితరణ చేశారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

'పోలీసు అధికారులను బెదిరించడం ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి తగదు'



మోర్తాడ్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మోర్తాడ్, మార్చి7: బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి తన తమ్ముడికిగా చెప్పుకుంటున్న ఒడ్యాట్‌కు చెందిన గందం మహిపాల్ వల్ల ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంటే కుటుంబసభ్యులను పరామర్శించింది పోయి ఆత్మహత్యకు పిలుపునిచ్చిన మహిపాల్‌కు వంతుపాడుతూ పోలీస్ అధికారులను బెదిరించడం సమంజసం కాదని మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, సుంకెట రవి ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రజాభవన్‌లో వారు మాట్లాడారు. హంతకులను కాపాడిన చరిత్ర, అమాయకులను కేసులో ఇరికించిన ఘనత, రైతులపై తప్పుడు కేసులు పెట్టిన చరిత్ర ప్రశాంత్‌రెడ్డిది అని అన్నారు. ఒడ్యాట్‌కు చెం దిన మహిళ మరణ వాంగ్మూలం నిందితులను పోలీసులు అరెస్టు చేశారని వారన్నారు. దీంతో భీమ్‌గల సీఐ శ్రీనివాస్ మోర్తాడ్ ఎస్సై అనిల్‌రెడ్డిలను టార్గెట్ చేస్తూ ప్రశాంత్‌రెడ్డి వారి పేర్లను తన డైరీలో రాస్తున్నాడని బెదిరించడాన్ని నా యకులు తీవ్రంగా పరిగణించారు. అధికారంలో ఉన్నప్పుడు హత్యలు చేసిన యువకుడిని వెంట తిప్పుకొని అమాయక యువకుల్ని గంజాయి కేసులో ఇరికించిన కేసులో ఘనత వారిదన్నారు. కాంగ్రెస్ పార్టీపై తమ నాయకుడు ముత్యాల సునీల్‌కుమార్‌పై అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదనివారన్నారు. అధికారంలో కోల్పోయిన ప్రశాంత్‌రెడ్డి అహంకారంతో ప్రవర్తిస్తున్నారని రాష్ట్రంలో ఉన్నది ప్రజల ప్రభుత్వామని, దొరల ప్రభుత్వం కాదని, తెలుసుకోవాలన్నారు. ఎమ్మెల్యే పోలీసు అధికారులపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాలెం నర్సయ్య, జక్కం అశోక్, కుందారపు శ్రీనివాస్, మహమ్మద్ యూనిఫ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో బైపాస్ రోడ్డు రద్దు చేయాలని రైతుల ధర్నా



మోర్తాడ్‌లో రహదారిపై ధర్నా చేస్తున్న రైతులు

మోర్తాడ్, మార్చి7: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గురువారం రైతులు భారీ ధర్నా నిర్వహించారు. 63వ జాతీయరహదారిపై బైపాస్ రోడ్డు మంజూరును రద్దు చేయాలని రైతులు ఆందోళన నిర్వహించారు. ఈ ధర్నాలో రైతులు మాట్లాడుతూ గతంలో సర్వే చేసే విధంగా జాతీయ రహదారి పై నుంచి రోడ్డు వెడల్పు పను లు చేయాలని రైతులు అన్నారు. బైపాస్ రోడ్డు వల్ల విలువైన భూములు, తోటలు కోల్పోతామని రైతులు ఆరోపించారు. గతంలో వరదకాలువ నిర్మాణానికి రైల్వేలైన్ నిర్మాణానికి విలువైన భూములు కోల్పోయామని, మళ్ళీ ఇప్పుడు బైపాస్ రోడ్డుకు భూములు ఇవ్వలేమని రైతులు ఖరకండిగా తేల్చిచెప్పారు. ఈ ధర్నాలో చేస్తున్న విషయం తెలిసి తహసీల్దార్ సత్యనారాయణ కూడా అక్కడికి చేరు కొని రైతులు చేస్తున్న ధర్నా వల్ల సమస్యల పరిష్కరం కోసం ఉన్నతాధికారులకు వివరిస్తామని సత్యనారాయణ రైతులతో అన్నారు.ఎస్సై అనిల్‌రెడ్డి తమ సిబ్బందితో ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూశారు. తహసీల్దార్ఇచ్చిన హామీ మేరకు రైతులు ఆందోళన విరమించాలని ఎస్సై కోరడంతో రైతులు ధర్నాను విరమించారు. రైతులు,గ్రామస్థులున్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

ముప్కాల్, మార్చి7: 18ఏళ్లు నిండిన ప్రతీఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ వినోద్ అన్నారు. గురువారం బాల్కొండ మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య కార్యాలయంలో మహిళ సంఘా సభ్యులకు, వీవోఏలకు ఓటరు నమోదు గురించి ఓటర్ హెల్ప్‌లైన్‌పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని తమ మొబైల్ లో ఏ విధంగా నమోదు చేసే విధానాన్ని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల సభ్యులు, సమాఖ్య సంఘాల అధ్యక్షులు, సీసీలు, మహిళలు, పాల్గొన్నారు.

శెట్‌పల్లిలో బాధితుడికి రూ.లక్ష ఎల్‌వోసీ అందజేత

మోర్తాడ్, మార్చి7: మండలంలోని శెట్‌పల్లి గ్రామానికి చెందిన చిన్న గంగారాంకు వైద్యఖర్చుల కోసం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి రూ.లక్ష 50వేల ఎల్‌వోసీనీ బాధితుడి కుటుంబసభ్యులకు అందజేశారు. గంగారాం అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. అధికంగా డబ్బు ఖర్చు కావడంతో ఆర్థిక సహాయం కోసం ముత్యాల సునీల్‌కుమార్‌ను ఆశ్రయించారు. దీంతో ఆయన సీఎం సహాయ నిధి నుంచి రూ.లక్ష 50వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు ముత్యాల సునీల్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అదనపు తరగతి గదులు ప్రారంభం

మెండోర, మార్చి7: మండలంలో సోన్‌పేట్ గ్రామంలో గురువారం అదనపు తరగతి గదుల ను ఎంపీపీ సుకన్య కమలాకర్, తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో వనజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నిధుల తో నిర్మించిన అదనపు తరగతి గదులు మహిళ సంఘ భవనానికి మరమ్మతు పనులు పూర్తి కావడంతో ప్రారంభిం చారు. ఈకార్యక్రమంలో ఎంపీవో సాయి లు, ఎంఈవో రాజేశ్వర్, ఏపీఎం విక్రంయ, కోఆప్షన్ సభ్యుడు బాబా, పాఠశాల ఉపాధ్యాయ బృందం, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు వృద్ధురాలి అప్పగింత

కోటగిరి,మార్చి7: పొతంగల్ మండల కేంద్రానికి చెందిన మేత్రి పోచవ్వను గురువారం పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. 10రోజుల క్రితం పోచవ్వ అదృశ్యమైంది. జుక్కల్ మండలంలోని కౌలాస్‌లో ఉన్నట్లు గుర్తించి అక్కడి వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పోచవ్వను కోటగిరి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నీటి కుంటలో పడి ఒకరి మృతి

డిచ్‌పల్లి, మార్చి 7: డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిపల్లి తాండ చెరువులో పడి మాధవనగర్ కు చెందిన షేక్ అర్షద్(20) మృతి చెందినట్లు ఎస్సై మహేశ్ తెలిపారు. మృతుని తండ్రి షాదుల్ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని శవాన్ని పంచనామా చేసి పోస్టుమార్టంకు తరలించమన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జక్రాన్‌పల్లి, మార్చి7: మండలంలో ప్రభుత్వ అనుమతి తేలకుండా అక్రమంగా ఇసుకతను తరలి స్తున్న రెండు ఇసుక ట్రాక్టర్‌లు పట్టుకున్నట్టు ఎస్సై సీహెచ్.తిరుపతి గురువారం తెలిపారు. అను మతి, వే బిల్లులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

మొరం వాహనం పట్టివేత

ముప్కాల్, మార్చి7: బాల్కొండ మండల కేంద్రంలోని అక్రమంగా తరలిస్తున్న మొరం టిప్పర్‌ను పట్టుకున్నట్టు ఎస్సై గోపి తెలిపారు. మంగళవారం రాత్రి నిబంధనలకు విరుద్ధంగా ఏలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న వాహనాన్ని పెట్రోలింగ్ చేస్తున్న ఎఎస్సై శంకర్ పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. పట్టుకున్న వాహనాన్ని విచారణ అనంతరం మైనింగ్ జూయాలజి అధికారులకు అప్పగించినట్టు ఎస్సై గోపి తెలిపారు. నిబంధనలకు ప్రకృతి సంపదను అక్రమంగా తరలించిన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

బీబీపూర్ తండాలో పన్నుల వసూళ్లపై స్పెషల్ డ్రైవ్

డిచ్‌పల్లి, మార్చి 7: మండలంలోని బీబీపూర్ తండాలో గురువారం పన్నుల వసూళ్లపై గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు నడిపల్లి పంచాయతీ ఈవో నిట్టు కిషన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. తండాలో ఒకే రోజు గ్రామంలో 50శాతం పన్నులు వసూళ్లు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ముల్తాన్‌బీ, శిల్ప, శ్రీవాణి, జయశ్రీ, స్రవంతి, పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఇందల్‌వాయి,మార్చి 7 :మండల కేంద్రంలోని రైల్వేగేట్ సమీపంలో రైలు ఢీ కొనడంతో ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాకు చెందిన దేవాండ్ల శ్రీనూ (43)అక్కడి కక్కడే మృతి చెందాడు. శ్రీనూ గత నెలలో మేస్త్రీ పనులు చేసుకునేందుకు ఇందల్ వాయికి వచ్చాడని అతను అనా రోగ్యం బారిన పడడంతో గురువారం మం డల కేం ద్రంలోని రైల్వేగేట్ సమీపంలో పట్టాలపైకి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాట్లు తెలిసింది. రైల్వే పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పురుషులతో సమానంగా మహిళలు ఎదగాలి

● జడ్పీటీసీ మేక విజయ సంతోష్

రెంజల్,మార్చి7: నేటి సమాజంలో మహిళలు అత్యున్నత స్థాయికి ఎదుగుతున్నారని పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ఉన్నారని జడ్పీటీసీ మేక విజయ సంతోష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల రాణి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఘనంగా సన్మానించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలను చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళా దినోత్సవం ప్రాముఖ్యత ప్రపంచంలోని మహిళలు సాధించిన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శ్రీనివాస్, ఎంఈవో గణేష్ రావు, ఆరోగ్య విస్తీర్ణాధికారి రవీందర్, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీఎం సూర్యోదయ పథకానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

మద్నూర్, మార్చి 7: కేంద్ర ప్రభుత్వం ఇంటింటికీ సోలార్ వ్యవస్థ ప్రారంభించడానికి ప్రధాన మంత్రి సూర్యోదయ పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సోలార్‌ను సబ్సిడీపై పొందాలనుకునేవారు పోస్టాఫీసుల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మద్నూర్ పోస్ట్ మాస్టర్ గోపాల్ తెలిపారు. సోలార్ పలకల రిజిస్ట్రేషన్ కోసం మొబైల్‌లలో పోస్టాఫీసుకు రావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం అమలు చేశాక, సోలార్ పలకలను అందజేయనున్నట్లు వెల్లడించారు.

శ్రీశైలం బయలుదేరిన శివస్వాములు

బిచ్కుంద, మార్చి 7: మహా శివరాత్రి పురస్కరించుకుని మాలధారణ చేపట్టిన శివస్వాములు శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. గురువారం 41 రోజుల పాటు శివదీక్ష చేపట్టిన స్వాములకు ఆయా గ్రామాల్లో శివ స్వాముల సన్నిదానం వద్ద గురుస్వాములచే ఇరుముడి కట్టి కార్యక్రమం చేపట్టారు. మండలంలోని పెద్ద దేవాడ, రాజుల్ల, మద్నూర్, జుక్కల్ మండలాల శివస్వాములు బయలుదేరిన వారిలో ఉన్నారు.

బాలిక ఆత్మహత్య కేసులో ఒకరికి రిమాండ్

లింగంపేట, మార్చి 7: మండలంలో గత రెండు రోజుల క్రితం బాలిక ఆత్మహత్య కేసులో నిందితున్ని అరెస్టు చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై చైతన్యకుమారెడ్డి తెలిపారు. నిందితుడు కొడబోయిన అశోక్ బాలికను మోసం చేయడంతో బాలిక ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

అటవీ పాంత్రంలో కాలిన మహిళ మృతదేహం

పిట్లం, మార్చి 7: మండల కేంద్రంలోని 161 జాతీయ రహదారి పక్కన గల అటవీప్రాంతంతో గుర్తు తెలియని సగం కాలిన మహిళ మృతదేహం లభ్యమైందని ఎస్సై నీరేష్ తెలిపారు. గురువారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. 161 జాతీయ రహదారి గద్ద గుండు తండా సమీపాన గల అటవీ ప్రాంతంలో కాలిన మృతదేహం ఉందని సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించామన్నారు. సగం కాలిన మహిళా మృత దేహం లభ్యమైందన్నారు. ఆమె వయస్సు సుమారు 25 నుంచి 35 సంవత్సరాలు ఉంటుందన్నారు. బ్లూ కలర్ సారీ, క్రీం కలర్ బ్లోజ్, చేతికి ఎరుపు, పసుపు కలర్ గాజులు, కాళ్లకు పట్ట గొలుసులు ఉన్నాయన్నారు. సుమారు 20 రోజుల క్రితం మరణించి ఉంటుందన్నారు. మృతురాలి వివరాలు పోలీసు స్టేషన్‌లో తెలుపాలన్నారు.

శివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు

కామారెడ్డి టౌన్, మార్చి 7: మహా శివరాత్రి సందర్భంగా కామారెడ్డి డిపో నుంచి వేములవాడ జాతరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఇందిరా తెలిపారు. శుక్రవారం 30 బస్సులు, శనివారం 30 బస్సులతో పాటు మద్దికుంటకు 5, సంతాయిపేట 2, భిక్కనూర్‌కు 2 బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. భక్తులు ఈ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని కోరారు.

12న ఎల్లారెడ్డి తైబజార్ వేలం పాట

ఎల్లారెడ్డి, మార్చి 7: ఈనెల 12న ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో తై బజార్ వారంతపు సంత, పశువుల సంతకు వేలం పాట నిర్వహించినట్లు ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంతలో పాల్గొనే వారు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించాలని, రోజు వారి సంతలో పాల్గొనే వారు రూ.75 వేలు డిపాజిట్ చెల్లించాలని, పశువుల సంతలో పాల్గొనే వారు రూ.50వేల డిపాజిట్ సొమ్ము ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ పేరు మీద డీడీలు సమర్పించాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం కార్యాలయంలో సమయ వేలలో సంప్రదించాలని తెలిపారు.

నర్వ, హసన్‌పల్లి పాఠశాలలను తనిఖీ చేసిన హెచ్ఎం

నిజాంసాగర్ (మహ్మద్‌నగర్), మార్చి 7: మండలంలోని నర్వ, హసన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కాంప్లెక్స్ హెచ్ఎం రాంచందర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన స్టాక్ రిజిష్టర్, అటెండెన్స్ రిజిష్టర్లను పరిశీలించారు. అన్ని తరగతుల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ జోషి, చంద్రశేఖర్, సీఆర్పీలు శ్రీధర్ కుమార్, నర్సింలు తదితరులున్నారు.



పైనుంచి కూలిన పెచ్చులు

పశువైద్యశాఖలో కూలిన పైకప్పు

బీబీపేట, మార్చి 7: మండల కేంద్రంలో పశువైద్యశాల భవనం పైకప్పు గురువారం పెచ్చులూడి కూలిపోయింది. పశువైద్యశాల పాత భవనాన్ని గ్రంథాలయానికి కేటాయించడంతో పశువైద్యశాలను పాత గ్రామ పంచాయతీ భవనంలోకి మార్చారు. ఆ భవనం సైతం పాతది కావడం దాని దుస్థితిపై నాయకులు, అధికారుల దృష్టికి పలువురు తీసుకువెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గురువారం పైకప్పు కూలింది. ఆ సమయంలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో ఎవరికి ఎలాంటి నష్టం జరగలేదు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక అందించామని డాక్టర్ హేమశ్రీ తెలిపారు.

ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండా

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించాలి



కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కామారెడ్డి టౌన్, మార్చి 7: ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించాలని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. గురువారం కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌ను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజిబొద్దీన్‌తో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రితో సహా మంత్రులంతా గతంలో ఎన్నికల ముందు అనేకసార్లు ఎల్ఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉచితంగా ఎలాంటి ఫీజులు లేకుండా చేపడతామని తెలిపారని అన్నారు. మా ప్రభుత్వం రాగానే ప్రజల వద్ద నుంచి ఫీజులు తీసుకోకుండా దరఖాస్తు చేసుకున్న ప్లాట్లను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని హామీలు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వంలో మంత్రులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న వారితో పాటు స్వయంగా సీఎం ఇచ్చిన మాట మేరకు ప్రజల భూములను ఉచితంగా క్రమబద్ధీకరించాలని అన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న 25లక్షల మంది ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, వారిపై పడే సుమారు రూ.20వేల కోట్ల భారాన్ని తప్పించేలా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అప్పటి దాకా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఫోన్‌లు చేయడం వంటి పద్ధతుల ద్వారా ఫీజులు కట్టమని ప్రభుత్వాధికారులు ఒత్తిడి చేయకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు గెరిగంటి లక్ష్మీనారాయణ, నల్లవెల్లి అశోక్, ఇమ్రాన్, గైని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని యదావిధిగా ఏర్పాటు చేయాలి

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి సంబంధించిన శిలాఫలకాన్ని తిరిగి యదావిధిగా ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌ను కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన క్యాంపు కార్యాలయంలో దర్వాజ వద్ద ప్రజలకు కనిపించేలా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని అక్కడి నుంచి తొలగించి పక్కన పెట్టారని త్వరితగతిన ఆ శిలాఫలకాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు విన్నవించామని తెలిపారు.

స్త్రీ ఆదిశక్తితో సమానం

● జిల్లా ప్రధాన న్యాయాధికారి శ్రీదేవి

కామారెడ్డి టౌన్, మార్చి 7: స్త్రీ ఆదిశక్తితో సమానమని, పురాణకాలంలోనే స్త్రీకి ఉన్నత స్థానం ఇచ్చి గౌరవించారని జిల్లా ప్రధాన న్యాయాధికారి శ్రీదేవి అన్నారు. గురువారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకుని కోర్టు సముదాయం నుంచి నిజాంసాగర్ చౌరస్తా వరకు కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ సింధూశర్మతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక మహిళ తల్లిగా, చెల్లిగా, భార్య ఎంతో సేవ చేస్తుందని అట్టి మానవత మూర్తికి అవకాశాలు ఇస్తే అంతరిక్షానికైన వెళ్తారని, వారికి ముందుకు నడిపించడంలో పురుషులు ప్రోత్సాహం ఇవ్వాలని అన్నారు. మహిళలు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారని, నమ్మకంగా పనిచేసే గుణం వారిలో ఉందని, వంటింటికీ పరిమితం కాకుండా వివిధ రంగాల్లో రాణిస్తే దేశం పురోగమిస్తుందని అన్నారు. కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ మహిళలు ఇంటా, బయట అన్ని రంగాల్లో పురుషులతో పాటు సమానంగా రాణిస్తుండం హర్షణీయమని తెలిపారు. మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరుస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు, మహిళలను సన్మానించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్పీ కాజల్‌సింగ్, డీఎఫ్‌వో నిఖిత, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మీ, వైస్ ఛైర్‌పర్సన్ ఇందుప్రియ, డీసీహెచ్ఎస్ విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నేతలు

బీర్కూర్, మార్చి 7: హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో గురువారం బీర్కూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బీర్కూర్ జడ్పీటీసీ స్వరూపతో పాటు బైరాపూర్ విండో ఛైర్మన్ రామకృష్ణాగౌడ్, కిష్టాపూర్ ఎంపీటీసీ ఎర్ర భారతి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ అశోక్, కిష్టాపూర్, బైరాపూర్, మల్లాపూర్, తిమ్మాపూర్, వీరాపూర్, అన్నారం గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు పుల్లేని బాబురావు, గుమ్మ అంజవ్వ, రాంసాని పోశవ్వ, రామకుమారి, ఎర్రోల్ల సాయిరాం, మునిగేల కిష్టారెడ్డి, నాయకులు కమ్మ సత్యనారాయణ, రాంబాబులతో పాటు సుమారు మూడు వందల మంది వరకు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

హస్తం గూటికి బుడ్మి సొసైటీ డైరెక్టర్లు

బాన్సువాడ: మండలంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన బుడ్మి సొసైటీ డైరెక్టర్లు గురువారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, మండవ వెంకటేశ్వర్ రావు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్ రెడ్డిల సమక్షంలో డైరెక్టర్లు హస్తం గూటికి చేరారు. వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి తుమ్మల ఆహ్వానించారు. చేరిన వారిలో డైరెక్టర్లు నారాయణ, విఠల్, బాల్‌రాజ్, మరియమ్మ, ఖాజా ఉన్నారు. నాయకులు నగేష్, రవికిరణ్, రవి, హనీఫ్, రవీందర్‌లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బుడ్మి సొసైటీ వైస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, సాయాగౌడ్, అంబర్ సింగ్‌లున్నారు.



మంత్రి తుమ్మల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నుంచి జడ్పీటీసీతో సహా.. పలువురి సస్పెన్షన్

● పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపణ

బీర్కూర్, మార్చి 7: మండల కేంద్రంలోని గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న జడ్పీటీసీ సహా పది మంది ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులను బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పోచారం సురేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రకటించారు. బీర్కూర్ మండల జడ్పీటీసీ స్వరూపతో పాటు బైరాపూర్ విండో ఛైర్మన్ రామకృష్ణాగౌడ్, కిష్టాపూర్, ఎంపీటీసీ ఎర్ర భారతి, మాజీ జడ్పీటీసీ ద్రోణపల్లి సతీష్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ ద్రోణపల్లి అశోక్, బైరాపూర్ తాజా మాజీ సర్పంచ్ గుమ్మ అంజవ్వ, కిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ పుల్లేని బాబురావు, అన్నారం తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, తిమ్మాపూర్ తాజా మాజీ సర్పంచ్ రామకుమారి, రాంబాబు, కమ్మ సత్యనారాయణలను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు, ఎంపీటీసీ సందీప్, బీఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు శశికాంత్, నాయకులు దుంపల రాజు, స్వరాజు, కొరిమే రఘు, పవన్, ప్రవీణ్, అశోక్, లాయక్, గంగరాజులుగౌడ్, నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే

కామారెడ్డిటౌన్, మార్చి 7: కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ, కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి తాండ ప్రభుత్వ పాఠశాలలను గురువారం కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని సిబ్బంది సమయ పాలన పాటిస్తున్నారా లేదని పరిశిలించేందుకు పాఠశాల ప్రారంభ సమయంలో వెళ్లి విద్యార్థులు ఉదయం చేసే ప్రార్థనకు హాజరయ్యారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్నభోజనం, ఉపాధ్యాయుల పనితీరుపై ఆరా తీశారు. అయితే ఈ పాఠశాలలో కొందరు సిబ్బంది విధులకు దుమ్మాలు కొడుతున్నారని పిర్యాదులు రావడంతో ఎమ్మెల్యే పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించినట్లు తెలుస్తుంది. కొందరు తమ స్వంత పనులకు ఎక్కువగా సమయం కేటాయిస్తు విధులకు దుమ్మాలు కొడుతున్నారని పెద్ద మొత్తంలో ఆరోపణలు ఎప్పటి నుంచో ఉన్న విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఆరోపణల్లో వాస్తవాన్ని తెలుసుకోవడానికి ఎమ్మెల్యే ఆయా పాఠశాలలను పరిశీలించినట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే వెళ్లినప్పుడు సైతం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు ఉపాధ్యాయులు విధులకు హాజరుకాలేదని వారి ప్రవర్తనపై అనేక ఆరోపణలు వస్తుండడంతో పాఠశాల పర్యవేక్షణధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి..

దోమకొండ : విధులు సక్రమంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలను ఆయన ఆకస్మీక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులతో కలసి ప్రేయర్‌లో పాల్గొన్నారు. పిల్లలతో మాట్లాడి బోజనం సక్రమంగా వడ్డిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఉపాధ్యాయులు తమ విధులు సక్రమంగా నిర్వహించాలని పిర్యాదులు వస్తే సహించేది లేదని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలో హాజరు పట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

సంఘాలాభివృద్ధికి కృషి

సంఘాలాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గొట్టిముక్కుల గ్రామంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ సంఘం ఫంక్షన్ హాల్‌ను ఆయన ప్రారంభించారు. సంఘం బలోపేతం కావాడానికి తనవంతుగా కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం అద్యక్షుడు నత్తి రమేష్, లక్ష్మారెడ్డి, సభ్యులు నత్తి గణేష్,సంజీవ్, లింగం, రాజు, బీజేపీ మండలాధ్యక్షుడు చింతల రాజేష్, మాద్దూరి భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, మాల్లారెడ్డి, ఎస్‌పాల్‌రెడ్డి, రఘు,విఠల్‌రెడ్డి, శ్రీనివాస్, స్వామి, కిష్టయ్య, రాజామౌళి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

బీర్కూర్, మార్చి 7: మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బీర్కూర్ మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ గురుకుల పాఠశాలలో మహిళా అధ్యాపకులు, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. మహిళలు ఏ రంగంలోనూ తక్కువ కాదని, అన్ని రంగాల్లో కూడా రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీబీపేట: మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళ ఉద్యోగులను జడ్పీ వైస్‌చైర్మన్ ప్రేమ్‌కుమార్ సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి,వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ పూర్ణచంద్రోదయ కుమార్, ఎంపీఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మం డలంలో వివిధ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులకు గురు వారం ఎంపీపీ రాజ్‌దాస్ ఘనంగా సన్మానించారు. మండలంలో విధు లు నిర్వహిస్తున్న మహిళా పంచాయతీ కార్యదర్శులకు, ఎంపీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పర్బన్న, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి న్యాయాధికారిని సన్మానించిన పోలీసులు

ఎలారెడ్డి, మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు న్యాయాధికారి హారికను, కోర్టు మహిళా సిబ్బందిని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు సన్మానించారు. మహిళ యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్ నాయక్, ఎస్ఐ బొజ్జ మహేష్, ఎస్సైలు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి న్యాయాధికారిని సన్మానిస్తున్న పోలీసులు

నేడు ఎల్లారెడ్డి నీలకంఠేశ్వర ఆలయంలో శివరాత్రి వేడుకలు

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని నీలకంఠేశ్వర ఆలయంలో నేడు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని ముస్తాబు చేశారు. నేడు ఉదయం నుంచి అభిషేకాలు, అర్చనలతో పాటు పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించు కొంటారని పూజారి సంగప్ప తెలిపారు.

రెడ్డి సంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

బీబీపేట, మార్చి 7: మండలంలోని యాడారం గ్రామంలో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సుమారు 12లక్షల సొంత నిధులతో నిర్మించిన రెడ్డిసంఘభవనాన్ని గురువారం ప్రారఃభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన మాట ప్రకారం రెడ్డిసంఘం నిర్మాణానికి కట్టుబడి దానిని పూర్తిచేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆదరణ ఆశిస్సులతో తాను ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించి ఎమ్మెల్యేగా గెలిచానని తెలిపారు. ప్రజలు ఎల్లప్పుడు బీజేపీకి అండగా నిలిచి రాబోయే లోకసభ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు శ్రీనివాస్, రాజు, భరత్, రంజిత్‌గౌడ్, కూమారస్వామి, దేవరాజు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి

కామారెడ్డిటౌన్, మార్చి7: ఎన్‌హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గత 3 నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్‌హెచ్ఎంలోని ఆయా విభాగాల సిబ్బంది పేర్కొన్నారు. గురువారం డీయంహెచ్‌వో లక్ష్మన్‌సింగ్‌కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 3 నెలలుగా జీతాలు అందకపోవడంతో కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. ఇంటి కిరాయిలు, పిల్లల ఫీజులు, కుటుంబ పోషణ కష్టంగా ఉందని తెలిపారు. పీఆర్‌సీ విడుదలైన సందర్భంగా ఇవ్వాల్సిన 7 నెలల బకాయిలను సైతం నేటికి కూడా చెల్లించలేదని 3 నెలల జీతాలు వెంటనే చెల్లించాలని అన్నారు. ప్రతినెల ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా 1 వతేదిన జీతాలు అందేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యులు హరీష్, సిబ్బంది ప్రసాద్, సెకండ్ ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

జీరో విద్యుత్ బిల్లుల అందజేత

నిజాంసాగర్ (మహ్మద్‌నగర్), మార్చి 7: మహ్మద్‌నగర్ మండలంలోని గాలిపూర్ గ్రామంలో గృహ జ్యోతి పథకంలో భాగంగా అర్హులైన వారికి విద్యుత్ శాఖాధికారులు జీరో బిల్లులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అర్హులైన వారికి 200యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హన్మాండ్లు, ఇస్మాయిల్, లైన్‌మెన్ రాజు, గ్రామస్తులు తదితరులున్నారు.

ఉచిత విద్యుత్ పేదల పాలిట వరం

బాన్సువాడటౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన ఉచిత విద్యుత్తు నేడు పేదల పాలిట వరంలా నిలుస్తోందని మాజీ వార్డు సభ్యుడు అక్బర్ అన్నారు. గురువారం ఆయన విద్యుత్తు అధికారులతో కలిసి లబ్ధిదారులకు జీరో బిల్లును అందజేశారు. ఈ సందర్భంగా యాన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. నేడు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలను అమలు చేసి ప్రజలకు అందిస్తోందన్నారు.

మైనార్టీ నాయకులతో అధికారుల సమావేశం

బాన్సువాడ టౌన్, మార్చి 7: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో గురువారం అధికారులు మైనార్టీ నాయకులు, మజీద్ కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. రంజాన్ మాసం సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని మజీద్‌ల వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని మైనార్టీ నాయకులు అధికారులను కోరారు. అదేవిధంగా కరెంటు సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భుజంగరావు, తహసీల్దార్ వరప్రసాద్, పట్టణ సీఐ కృష్ణ, విద్యుత్ శాఖాధికారి నాందేవ్, మున్సిపల్ అధికారి మల్లికార్జున్, కాంగ్రెస్ జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షుడు ఖాలేక్, వాహబ్, బాబా, అయాజ్ తదితరులున్నారు.

పాఠశాలల్లో మహిళా దినోత్సవ సంబురాలు

బాన్సువాడటౌన్, మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో మహిళా దినోత్సవ సంబరాలను జరుపుకున్నారు. రిఫుల్స్ పాఠశాలలో మహిళలకు ప్రత్యేకమైన ఆటపోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, మహిళలు, విద్యార్థులు తదితరులున్నారు.

అవార్డు అందుకున్న ఆర్టీసీ డిపో మేనేజర్

బాన్సువాడ, మార్చి 7: మేడారం జాతర సందర్భంగా ఆర్టీసి పథకం మహాలక్ష్మీ ద్వారా గ్రాంట్ పెష్టివల్ ద్వారా ఉత్తమ సేవలు అందించిన ఆర్టీసి డిపో మేనేజర్ ఆర్. సరితా దేవితో పాటు సిబ్బందికి గురువారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. కండక్టర్ పండరీ, డ్రైవర్ అతిక్, సాజిద్, షైమద్‌లకు వారు అవార్డులను అందజేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - హనుమాన్
శాంతి - గామి
ప్రియా 70 - భీమా
ప్రియా 35 - ఆపరేషన్ వాలెంటైన్

బాన్సువాడ

మహేశ్వరి - భీమా
వెంకటేశ్వర - ఆపరేషన్ వాలెంటైన్

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	100	160	180
వెన్‌కాబ్(కిలో)	100	180	210

